అర్హత కలిగిన విద్యార్థులకు సర్టిఫికెట్లు ఇవ్వాలి

బాలానగర్: అర్హత కలిగిన విద్యార్థులకు ప్రొవిజనల్ సర్టిఫికెట్లు, కంసోలిడేటెడ్ మార్కుల మెమోలను వెంటనే ఇవ్వాలని జేఎన్‌టీయూహెచ్‌లోని స్టూడెంట్స్ ప్రొటెక్షన్ ఫోరం ఆధ్వర్యంలో వర్సిటీ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ జీవీ నరసింహారెడ్డికి మంగళవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా విద్యార్థి నాయకులు రాహుల్ నాయక్, దుర్గ ప్రసాద్ మాట్లాడుతూ.. జేఎన్‌టీయూ హైదరాబాద్‌లోని ఇంజనీరింగ్ కళాశాల ఎగ్జామినేషన్ బ్రాంచ్ వ్యవస్థను పటిష్టం చేయాలని, విద్యార్థులకు వేగంగా సేవలు అందించే విధంగా, విద్యార్థులకు ఉపయోగపడే విధంగా ప్రణాళికలు చేయలని కోరినట్లు తెలిపారు. బీటెక్ పూర్తి చేసుకున్న విద్యార్థులకు ఆయా సర్టిఫికెట్లను ప్రింట్ చేసి వారం పది రోజుల తర్వాత అందజేస్తున్నారని తెలిపారు.

బాధిత కుటుంబానికి పరిహారం అందజేత



మూసాపేట: మూసాపేటలో చనిపోయిన సెక్యూరిటీ గార్డు కుటుంబానికి యాజమాన్యంతో మాట్లాడి బీఆర్‌టీయూ రాష్ట్ర నాయకుడు రవి నష్టపరిహారాన్ని మంగళవారం ఇప్పించారు. గచ్చిబౌలిలో ఓ ఏజెన్సీలో బిల్డింగ్ సెక్యూరిటీ గార్డుగా రాజు పని చేస్తున్నాడు. దొంగతనానికి వచ్చిన గుర్తు తెలియని వ్యక్తులను అడ్డుకునే క్రమంలో తలకు గాయమై మృతి చెందాడు. కుటుంబ సభ్యులు ఏజెన్సీ వారిని నష్టపరిహారం కోరగా.. ఇవ్వక పోవడంతో విషయం తెలుసుకున్న రవి యాజమాన్యాన్ని ఒప్పించి సుమారు రూ.7.50 లక్షల నష్టపరిహారాన్ని ఇప్పించారు. కార్యక్రమంలో నాయకులు అనిల్, సుదర్శన్, కిరణ్, జగన్ పాల్గొన్నారు.

ఆసుపత్రి వద్ద అన్నదానం

మోతీనగర్: అన్ని దానాల్లో కన్నా అన్నదానం మహా గొప్పదని మోతీనగర్ కో ఆపరేటివ్ హౌసింగ్ సొసైటీ లిమిటెడ్ మాజీ అధ్యక్షుడు బిజముల్ల నాగేశ్వరరావు అన్నారు. మంగళవారం ఎర్రగడ్డ ప్రధాన రోడ్డులోని ప్రభుత్వ మానసిక వైద్యశాలలో రోగులు, వారి సహాయకులకు అన్నదానం నిర్వహించారు. సంపాదించిన దానిలో కొంతైనా సమాజహితం కోసం కేటాయించాలని కోరారు.

ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి

పీఏసీ చైర్మన్, ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ

ఆల్విన్‌కాలనీ: ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తానని పీఏసీ చైర్మన్ అరెకపూడి గాంధీ అన్నారు. డివిజన్ పరిధిలోని ఆల్విన్‌కాలనీ ఫేజ్ 1లో పలు సమస్యలు, అభివృద్ధి పనులపై మంగళవారం కాలనీ అసోసియేషన్ సభ్యులు ఆయనను కలిసి వినతిపత్రం అందజేశారు. అసంపూర్తిగా మిగిలిన రోడ్లను, డ్రైనేజీ వ్యవస్థను మెరుగుపర్చాలని, అవసరమున్న చోట యూజీడీ పైపులైన్లు వేయాలని, వీధి దీపాలను ఏర్పాటు చేయాలని కోరారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. కాలనీలో పర్యటించి సమస్యలను పరిశీలిస్తానని తెలిపారు. కాలనీలో అసంపూర్తిగా మిగిలిపోయిన రోడ్లను, డ్రైనేజీ సమస్యను త్వరగా పరిష్కరిస్తామని హామీ



గాంధీకి వినతిపత్రం అందజేస్తున్న కాలనీవాసులు

ఇచ్చారు. ప్రజలకు ఇబ్బంది లేకుండా సుఖవంతమైన ప్రయాణానికి బాటలు వేస్తామని హామీ ఇచ్చారు. అన్ని పనులను దశల వారీగా చేపట్టి పూర్తి చేస్తామన్నారు. కార్యక్రమంలో ఆల్విన్‌కాలనీ ఫేజ్ 1 కాలనీ ప్రెసిడెంట్ వెంకటేశం గౌడ్, జనరల్ సెక్రటరీ కుమారచారి, జాయింట్ సెక్రటరీ రఘు, కల్చరల్ సెక్రటరీ హేమలత, కాలనీ వాసులు పాల్గొన్నారు.

సీఎంఆర్‌ఎఫ్ చెక్కు అందజేత

ఆల్విన్‌కాలనీ: హఫీజ్‌పేట్ డివిజన్ పరిధిలోని లోకం గోపీనాథ్ వైద్య చికిత్స నిమిత్తం ముఖ్యమంత్రి సహాయ నిధికి దరఖాస్తు చేసుకున్నారు. మంజూరైన రూ.60 వేల సీఎంఆర్‌ఎఫ్ చెక్కును బాధిత కుటుంబ సభ్యులకు పీఏసీ చైర్మన్ గాంధీ మంగళవారం అందజేశారు. ముఖ్యమంత్రి సహాయ నిధి పేదలకు గొప్ప వరం అని అన్నారు. పేదలు సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో మారబోయిన రాజు యాదవ్, ఎర్రగుడ్ల శ్రీనివాస్, జిల్లా గణేష్, ఎండీ ఇబ్రహీం, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

శాశ్వత పరిష్కారం చూపాలి



ఆల్విన్‌కాలనీ: ఉషాముళ్లపూడి ప్రధాన రహదారి, గోవింద్ హోటల్ చౌరస్తా నుంచి జయనగర్ కాలనీలోకి డ్రైనేజీ నీరు పొంగి రోడ్లపై ప్రవహిస్తుండటంతో జయనగర్ కాలనీ వాసులు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. సమస్య తెలుసుకున్న బీఆర్‌ఎస్ సీనియర్ నాయకుడు ఎర్రబెల్లి సతీష్‌రావు మంగళవారం కాలనీని పరిశీలించారు. కేవలం తాత్కాలిక మరమ్మతులు మాత్రమే చేయడం సరికాదని, శాశ్వత పరిష్కారం చూపాలన్నారు. కార్యక్రమంలో రాములు గౌడ్, కళ్యాణ్, చేజర్ల రాములు, సాయిగౌడ్, అరుణ్ రెడ్డి, జయనగర్ కాలనీ వాసులు పాల్గొన్నారు.

పాఠశాలలపై చర్యలు తీసుకోవాలి

ఓల్డ్ బోయిన్‌పల్లి: అంజయ్యనగర్‌లో ఆట స్థలం లేని పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని ఎమ్మార్పీఎస్ నాయకులు మంగళవారం ఎంఈఓకు వినతిపత్రం అందజేశారు. అదేవిధంగా ఏదైనా అగ్ని ప్రమాదం జరిగితే పాఠశాలకు ఫైరింజన్ కూడా వెళ్లడానికి కూడా వీలులేదన్నారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు మంద మధుకర్, బ్యాగరి



వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

నర్సింహ్మా, శ్రీనుయాదవ్, సంపత్‌కురుమ, రమేష్, అనిల్, బాలు తదితరులు పాల్గొన్నారు.

డ్రైనేజీ నిర్మాణానికి కృషి

ఆల్విన్‌కాలనీ: నూతన డ్రైనేజీ నిర్మాణానికి కృషి చేస్తున్నానని కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్‌గౌడ్ అన్నారు. ఆల్విన్‌కాలనీ డివిజన్ పరిధిలోని ఉషా ముళ్లపూడి ప్రధాన రహదారి గోవింద్ హోటల్ చౌరస్తా నుంచి జయనగర్ కాలనీ వరకు డ్రైనేజీ నీరు పొంగి రోడ్ల మీద ప్రవహిస్తుంది. కాలనీ వాసులు సమస్యను డివిజన్ కార్పొరేటర్‌కు వివరించారు. మంగళవారం ఆయన కాలనీలో పర్యటించారు. సంబంధిత అధికారులతో మట్లాడి సమస్యను పరిష్కరించాలన్నారు. సమస్య ఉన్న వీధుల్లోకి డ్రైనేజీ లైన్ మంజూరైందని గుర్తు చేశారు. ప్రజ



పొంగి పొర్లుతున్న డ్రైనేజీని పరిశీలిస్తున్న కార్పొరేటర్ వెంకటేష్‌గౌడ్

లకు అందుబాటులో ఉంటూ ఎటువంటి ఇబ్బంది లేకుండా చూడాలని అధికారులకు సూచించారు.

వరద నీటి ప్రాంతాలను పరిశీలించిన కార్పొరేటర్

మోతీనగర్: అల్లాపూర్ డివిజన్ కార్పొరేటర్ సబిహా బేగం మంగళవారం వరదనీటి ప్రాంతాలను పరిశీలించారు. డివిజన్ పరిధిలోని సఫ్దార్ నగర్, పద్మావతి నగర్ కాంపౌండ్ సరిహద్దు వద్ద ఉన్న సున్నం చెరువు ఇన్‌లేట్ పరిసర ప్రాంతాలను పరిశీలించారు. నిలిచిన నీటిని వెంటనే తొలగించేలా అధికారులు కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో హైడ్రా విమస్ కన్సల్టెంట్ ప్రాజెక్టు మేనేజర్ సురేష్ రెడ్డి, డీఈ మోహన్, జావీదుద్దీన్, అబ్దుల్ అక్బర్, సుల్తాన్, షానవాజ్, షాహిన్ తదితరులు పాల్గొన్నారు.

నూతన కమిటీ నియామకం



బాలానగర్: బాలానగర్‌లోని అక్షయ ఎన్‌క్లేవ్ ఇండస్ట్రీస్ ఓనర్స్ నూతన కమిటీ నియామకం జరిగింది. అధ్యక్షుడిగా దిడ్డి ప్రభాకర్, జనరల్ సెక్రటరీగా జి. భాస్కర్ రెడ్డి, ఉపాధ్యక్షులుగా కోటేశ్వరరావు, మోహన్ రెడ్డి, జాయింట్ సెక్రటరీలు జి. కిషోర్, ఎండీ. కలీమ్, కోశాధికారి నామా సుధాకర్ బాబు, ఆర్గనైజింగ్ సెక్రటరీలుగా కె. రాజు, జి. రాజు, పి. ఎల్లయ్య, ఎగ్జిక్యూటివ్ మెంబర్లుగా బి. వెంకట్‌రెడ్డి, లింగం, ఎండీ సాజీద్, ఏ. రాజమోహన్ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు దిడ్డి ప్రభాకర్, జనరల్ సెక్రటరీ జి. భాస్కర్‌రెడ్డి మాట్లాడుతూ.. నాలుగు సంవత్సరాల నుంచి ఇండస్ట్రీ ఓనర్స్, కార్మికులు కలిసి వినాయక చవితి ఉత్సవాలను ఘనంగా జరుపుకుంటున్నామని, ఈ సంవత్సరం కూడా ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తామని తెలిపారు. తమను ఏకగ్రీవంగా ఎన్నుకున్నందుకు ఇండస్ట్రీ యజమానులకు, కార్మికులకు కృతజ్ఞతలు తెలిపారు.

బ్రహ్మకుమారీస్ ఆధ్వర్యంలో రక్షాబంధన్

ఓల్డ్ బోయిన్‌పల్లి: ఓల్డ్ బోయిన్‌పల్లి డివిజన్ మల్లికార్జుననగర్‌లోని బ్రహ్మకుమారి సమాజ్ కేంద్రంలో ఓం శాంతి బ్రహ్మకుమారి ఆర్గనైజేషన్ రక్షాబంధన్ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసింది. బీజేపీ



నాయకులు తిరుపతి యాదవ్ పాల్గొని బ్రహ్మకుమారీల చేత రాఖీ కట్టించుకున్నారు. కార్యక్రమంలో ఓం శాంతి బ్రహ్మకుమారి ఆర్గనైజేషన్ నిర్వాహకులు, బ్రహ్మకుమారీలు, బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

కార్పొరేటర్‌కు రాఖీ కట్టిన బ్రహ్మకుమారీలు

బాలానగర్: రక్షాబంధన్ శుభ సందర్భంగా ఓం శాంతి బ్రహ్మకుమారీస్ ఆధ్యాత్మిక సంస్థ సభ్యులు మంగళవారం కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డిని కలిసి రాఖీ కట్టారు. ఈ సందర్భంగా



కార్పొరేటర్ మాట్లాడుతూ.. రాఖీ పండుగ సోదర సోదరీమణుల ప్రేమ బంధాలకు ప్రతీకగా నిలుస్తుందన్నారు. కార్యక్రమంలో మాధవి, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

ఆంజనేయ స్వామికి పూజలు

ఆల్విన్‌కాలనీ: ఆల్విన్‌కాలనీ ఫేజ్ 2లోని భ్రమరాంబ మల్లికార్జున స్వామి దేవాలయంలో పవిత్ర శ్రావణ మంగళవారం పురస్కరించుకొని అభయ ఆంజనేయ స్వామికి ప్రత్యేక పూజలు చేశారు. 1008 వడలతో ప్రత్యేక అలంకరణ చేశారు. 108 సార్లు హనుమాన్ చాలీసా జపించారు. జై శ్రీరాం... జైజై శ్రీరాం అంటూ భక్తులు జయజయ ధ్వానాలతో ప్రత్యేక గీతాలాపనతో పూజలు చేశారు.